

కోటపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు నీటి సౌకర్యం

ప్రజాశక్తి-పీలేరు

పట్టణంలోని కోటపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కా రమైనట్లు ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి తెలిపారు. పాఠశాలలో బాలికలు నీటి కోసం ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక సర్పంచ్ షేక్ జీనత్ షఫీ దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే సర్పంచ్ స్పందించి, బోరు బావికి కొత్త మోటర్ సమకూర్చారని, బాలికలు, ఉపాధ్యాయులకు నీటి సమస్య పరిష్కారమైందని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ షేక్ జీనత్ షఫీకి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి, శ్యానిటరీ ఇన్స్పెక్టర్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మోటారును ప్రారంభిస్తున్న సర్పంచ్ జీనత్‌షఫీ



లక్కిరెడ్డిపల్లె : మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

బెదిరింపులకు భయపడబోం

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వం సమ్మెను నిర్వీర్యం చేసేందుకు రకరకాల ఎత్తుగడలకు పాల్పడుతోంది. కేంద్రాలకు తాళాలు పగుల గొట్టించడం, సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలకు పూను కుంటోంది. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియులతో పాటు సిపిఎం, తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన పార్టీలకు చెందిన నాయకులు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. వారి మద్దతుతో అంగన్వాడీల సమ్మె మరింత ఉధృత రూపం దాల్చుతోంది. కార్యకర్తలు, ఆయాలు ఎక్కడికక్కడ కార్యాలయాల ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు.

- మూడవ రోజూ కొనసాగిన సమ్మె
- పార్టీలు, ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు
- మోకాళ్లపై కూర్చుని, కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అంగన్వాడీలను బెదిరించేందుకు ప్రభుత్వం చూస్తోందని, ఆ బెదిరింపులకు బయపడే ప్రసక్తే లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సమ్మె కొనసాగితే తల్లిబిడ్డలకు ఎదురయ్యే సమస్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. సమ్మెను నివారించే అవకాశం ఉన్నా ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విచ్చిన్న ఎత్తుగడలను ఎదుర్కొని కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా నిలబడాలని, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల తరగతుల ప్రజలు, ప్రజాతంత్ర వాదులు అంగన్వాడీలకు సంఘీభావంగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. అనేక చోట్ల ప్రభుత్వ అధికారులు, సచివాలయ ఉద్యోగులు అంగ న్వాడీల కేంద్రాల తాళాలు పగులగొట్టి చట్ట విరుద్ధంగా స్వాధీనం చేసుకుంటున్నారని దీనివల్ల సమ్మె నివారణకు బదులు ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. జిల్లాలో బాధ్యాతారహితంగా మాట్లాడి, అంగన్వాడీలపై నోరుపారేసుకున్న రైల్వేకోడూరు ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోడూరులో వైసిపి కార్యకర్తలు టెంట్లు పీకేస్తున్నా, ఈ చట్ట విరుద్ధ చర్యలను పోలీసులు దగ్గరుండి జరిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా సాగుతున్న సమ్మెను శాంతి భద్రతల సమస్యగా మార్చే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని, ఈ సమ్మెకు పోలీసులు, సచివాలయ ఉద్యోగులు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా విజ్ఞతతో అంగన్వాడీ కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు చొరవచూపి సమ్మెను విరమింప జేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామాంజులు, రామచంద్ర, అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి, విజయమ్మ, బంగారుపాప, ఖాజాబీ, మషూన్ బీ, సిద్ధమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **రాయచోటి :** అంగన్వాడీలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ గద్దె దిగాలని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదరవల్లి, మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సుబ్బయ్య నాయుడు, గన్మెన్ రాజు పాల్గొన్నారు. **కంభంవారిపల్లె :** కె.వి.పల్లి, కలకడ మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు మూడో రోజు సమ్మెలో భాగంగా ప్రాజెక్ట్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డమ్మ, శారద, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** నందలూరు, రాజంపేట ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు మోకాళ్లపై కూర్చుని వినూత్నంగా నిరసన తెలిపారు. వారికి రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త అతికారి దినేష్, జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు, మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, ఎఐటియుసి నాయకులు ఎమ్మెస్ రాయుడు, సికిందర్, నాయకులు ఆకుల చలపతి, నాసర్‌ఖాన్, పివిఆర్ కుమార్, చౌడయ్య, అబ్బిగారి గోపాల్, కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్ బాబు, రాయలసీమ కోఆర్డినేటర్ కుప్పాల జ్యోతి పాల్గొన్నారు. **మదనపల్లి :** అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ రాయలసీమ కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లిగడ్డకు, ఉర్లగడ్డకు తేడా తెలియని సిఎంకు అంగన్వాడీల సమస్యలేమి తెలుస్తాయన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ మాట్లాడుతూ అంగనవాడీ సిబ్బందికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు మధురవాణి, రాజేశ్వరి, గంగా, అంగన్వాడీ కార్యకర్తలు, జనసేన టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రామసముద్రం మండల ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మీపతి,చంద్రశేఖర, జంగాల గౌతమ్, నవాజ్,పవన్ శంకర, కుమార్, లవన్న, ఐటీ విభాగం లక్ష్మి నారాయణ, జనార్ధన్, నరేష్, ఆదినారాయణ, సిఐటియు నాయకుడు ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. అంగన్వాడీలకు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రెడ్డి సాహెబ్, టిడిపి రాజంపేట అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, రాటకొండ మధుబాబు, సురేంద్రరెడ్డి, మహబూబ్ పీర్, శరత్ కుమార్‌రెడ్డి, రవి, బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌతం కుమార్, నాయకులు మద్దతు తెలిపారు. **రైల్వేకోడూరు :** అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు మంజుల, అధ్యక్షులు ఎన్.రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాధా కుమారి, మండల కార్యదర్శి జి పద్మ, వెన్నెల, శిరీష, లీలావతి, ఈశ్వరమ్మ, మైతిలి, సునీత, నిర్మల, వాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.జాన్ ప్రసాద్, ఎఐటియుసి జిల్లా కో-కన్వీనర్ సరోజ పాల్గొన్నారు. **పీలేరు:** అంగన్వాడీలు తమ సమస్యల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వారణాసి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, బిసి విభాగం రాష్ట్ర నాయకులు పురం రామ్మూర్తి, మాజీ ఎంపిటిసి పోలిశెట్టి సురేంద్ర, సిఐటియు నాయకులు దనాసి వెంకట్రామయ్య, ఎఐటియుసి నాయకులు సాంబశివ, టిఎల్ వెంకటేష్, అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలుమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో ములకలచెరువు, బి.కొత్తకోట, పిటిఎం మండలాల కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు. **కలకడ:** ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు చర్యలు చేపడుతున్నట్లు ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు తమ తమ కోరికలకు సంబంధించిన నివేదికలతో మూడు రోజులుగా ఆయా జిల్లా కేంద్రాలు ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నాలు, నిరవధిక సమ్మెలో నిర్వహిస్తున్నారు. సచివాలయ మహిళా పోలీసులు సచివాలయ సిబ్బందితో అంగన్వాడీ కార్యాలయాలను నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు తాళం వేసి ఉంటే వాటిని పగులగొట్టి కేంద్రాలు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ మునీంద్రనాయక్, ఎపిఎం రమేష్, కలకడ, కోన, పాపిరెడ్డిగారిపల్లి పాల్గొన్నారు. **సుండుపల్లె :** పచ్చిగడ్డి తింటూ అంగన్వాడీలు వినూత్నంగా నిరసన తెలిపారు. సమ్మెకు టిడిపికి చెందిన మాజీ జిల్లా పరిషత్ వైస్ సుగువాసి సుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు ముకరం చంద్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు భూక్య విశ్వనాథ నాయక్, అంగన్వాడీ నాయకులు నాగేశ్వరి, టిడిపి, జనసేన నాయకులు కల్లేరెడ్డప్ప, రెడ్డి రాణి, వెంకటేష్ నాయుడు, దామోదర్ నాయుడు, ఆనంద్ నాయక్, చంద్రమౌళి, రామచంద్ర, రమణ పాల్గొన్నారు



సుండుపల్లె : పచ్చిగడ్డి తింటూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు, టిడిపి, జనసేన నేతలు



మదనపల్లె : సమ్మెకు టిడిపి నేతల మద్దతు



రాజంపేట: సమ్మెకు జనసేన నేతల మద్దతు

వంద శాతం లక్ష్యాలను పూర్తి చేయండి : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

ప్రభుత్వ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ సచి వాలయం నుంచి రెవెన్యూ, రీసర్వే, ఎంపిఎఫ్‌సి గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పిఆర్‌అండ్‌ఆర్‌డి ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ – వేజ్ జనరేషన్, జల్ జీవన్ మిషన్ తదితర అంశాలపై కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు .రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జెసితోపాటు డిఆర్‌ఒ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జెసి మాట్లాడుతూ జిల్లాలో రెండో దశలో చేపట్టిన రీ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల రీ సర్వే కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. జాతీయ రహదారుల అంశంలో భాగంగా సేకరించిన భూములకు అవార్డు పాస్ చేసిన వాటిని ఎన్‌హెచ్‌ఐ అధికారులకు వెంటనే స్వాధీనం చేయాలన్నారు. భూమిరాశి పోర్టల్‌లో ప్రాజెక్టు వారి ప్రగతి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఎంపిఎఫ్‌సి గోడౌన్లకు భూ కేటాయింపు అంశాన్ని సమీక్షించి కార్యాచరణను వేగవంతం చేయాలన్నారు. ఇటీవలి మిచౌంగ్ తుపాను దాటికి జిల్లాలో నష్టపోయిన వ్యవసాయ ఉద్యాన పంటల వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేసి ఆయా గ్రామాలలో సోషల్ ఆడిట్ నిర్వహించాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని. జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్యం దిశగా త్వరితగతిన ఇళ్లను పూర్తి చేయించాలని చెప్పారు. పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకాల అమలను సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా మహిళా పాడి రైతులకు అవసరమైన రుణాలు అందించాలని, జగనన్న పాలవెల్లువ కార్యక్రమాలలో లక్ష్యాలను సాధించాలని, జల్ జీవన్ కార్యక్రమం లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని జెసి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

'ఆశాల'పై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో నినాదాలు చేస్తున్న ఆశా వర్కర్లు

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు
- కనీస వేతనం అమలు చేయాలని కలెక్టరేట్ ఎదుట 36 గంటల ధర్నా

ప్రజాశక్తి - రాయచోటి

ఆశా వర్కర్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వంటా వార్పు పేరుతో 36 గంటల ఆశావర్కర్ల ధర్నాను కలెక్టరేట్ ఎదుట గురువారం మొదటి రోజు ప్రారంభించారు. ఆశా వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మెహరున్నీసా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకూ ఆశార్కర్ల సమస్యలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకి సంబంధం లేని పనులు చేయించరాదని పేర్కొన్నారు. ఆశా వర్కర్ల నియామకాలు ప్రభుత్వమే నిర్వహించాలని, అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. రాజకీయ జోక్యం ఆపాలని, విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ఆశార్కర్ల నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు. విలేజ్ హెల్త్ క్లీనిక్, సచివాలయ విధులు ఆశా వర్కర్లతో చేయించారనిన్నారు. సెలవులు మంజూరు చేయాలి, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. రికార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి, 104 ఉద్యోగుల కోసం ఆశా వర్కర్లతో ఎలాంటి అదనపు పనులు చేయించరాదని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎస్.ముంతాజ్, ఉపాధ్యక్షులు పి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఆశాలకు ఇచ్చినా ఫోన్స్ పని చేయటం లేదని కానీ అధికారులు మాత్రం ఆ ఫోన్లతోనే పని చేయాలని ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు. సచివాలయంతో సంబంధం లేకపోయినా సాయంత్రం 5 వరకు సచివాలయంలో ఉండాలని అంటున్నారు, మెటర్నటి సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ ఫామిదా, సుధారాణి, నాగేశ్వరి, సునంద, రమాదేవి, సత్యవాణి, సంగీత, రోజా, జహరాబి పాల్గొన్నారు.

'రోగులకు నాణ్యమైన వైద్య సేవలు'

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి స్థాయిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతోనే ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి నాయకత్వంలో రాయచోటిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం తుది దశకు చేరుకుందని అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్ పేర్కొన్నారు. రూ.23 కోట్లతో నిర్మిస్తున్న వందపడకల ఆస్పత్రిని గురువారం ఆయన సూపరిటెండెంట్ డేవిడ్ సుకుమార్, సీనియర్ వైద్యులు బండారు కిరణ్ కుమార్, ఇంజినీరింగ్ శాఖ డిఇఇ రాజగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ కార్తీక్‌తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని రోడ్లను భవన నిర్మాణాలను పరిశీలించి పలు విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల వైద్య సదుపాయాల కోసం కేటాయించిన గదులతో పాటు ఆపరేషన్ థియేటర్, లిఫ్ట్, ల్యాబ్, రిసెప్షన్‌లను కూడా పరిశీలించారు. రూ.40 లక్షల నిధులతో అదనంగా నిర్మిస్తున్న ఐపిహెచ్ ల్యాబ్‌ను రూ.25 లక్షల నిధులతో ప్రస్తుతమునున్న ఆసుపత్రి భవనం పనుల నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రోజున ప్రారంభం చేసి రోగులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంగా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పెట్టుకొన్నారని పేర్కొన్నారు. పనులు వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ప్రోగ్రాం డైరెక్టర్ సాయి, వైసిపి నాయకులు అన్నా సలీం, బేపారి జబిబుల్లా ఖాన్, అధికారులు పాల్గొన్నారు.



ఆస్పత్రి పనులు పరిశీలిస్తున్న మహమ్మద్‌ఖాన్

పిజిఎస్ సర్టిఫికెట్ తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న రవిరాజు

ప్రజాశక్తి- రాయచోటి

ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు పిజిఎస్ ఆర్గానిక్ సర్టిఫికెట్ పొందడం వల్ల మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులను 25 శాతం అధికంగా అమ్ముకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు దిన్నెపాడు రవిరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పిజిఎస్ సర్టిఫికేషన్ వల్ల కలిగే లాభాలను ఎన్ఎఫ్ఎ పున్నారావు తెలియజేయడం ప్రకృతి రైతులకు వరం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకుండా ప్రకృతిసేద్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించడం ప్రకృతి వ్యవసాయం రైతులకు చాలా మంచి దన్నారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని మండలాల రైతన్నలు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించి పురుగుమందులు వాడకుండా మూడు సంవత్సరాలు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పిజిఎస్ గ్రీన్, పిజిఎస్ ఆర్గానిక్ సర్టిఫికెట్లను పొంది ఆహార భద్రత ప్రజలకు ఆరోగ్యం అందించాలని ఆయన కోరారు. అగ్రికల్చర్ ,హార్టికల్చర్ పౌల్ట్రీ, మాంసపు ఉత్పత్తులను కూడా సేంద్రీయ పద్ధతుల ద్వారా ప్రజలకు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. మామూలుగా పండించిన పంటల కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులకు పిజిఎస్ సర్టిఫికెట్ పొందడం వల్ల ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేసి అధిక ఆదాయాలను రైతన్నలు పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో డిపిఎం రామకృష్ణంరాజు, సీనియర్ టిఎల్ ప్రభాకర్, ఎన్ఎఫ్ఎ పున్నారావు, పవన్, అశోక్, అన్ని మండలాల యూనిట్ ఇన్చార్జిలు, మార్కెటింగ్ ఎంటిఎస్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ విలువైంది : జెసి



ర్యాలీ ప్రారంభిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి -రాయచోటి

విద్యుత్ చాలా విలువైందని, వృథా చేయకుండా కాపాడుకుందామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం ఉదయం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఇంధన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమం భవిష్యత్తు తరాలకు వనరులను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను 14 డిసెంబర్ నుంచి 20 డిసెంబర్ వరకు జరుపుతున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఇంధనాన్ని పొదుపు చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ వారు తెలుపుతున్న చిట్కాలు పాటించి విద్యుత్ ఆదా చేయాలని పిలుపునిచ్చారు. ఎస్‌పిడిసిఎల్ ఇఇ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలలో విద్యుత్ ఆదా అవసరాన్ని, వనరుల పరిరక్షణ గురించి అవగాహన పెంపొందించేందుకు విద్యుత్ పరిరక్షణ వారోత్సవాలను చేపడుతున్నట్లుగా తెలిపారు. ప్రతి ఇంటిలో లైట్లు, ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ కుక్కర్, ఏసీ, ఫ్రిడ్జ్, గీజర్, వంటి విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించేటప్పుడు విద్యుత్ శాఖ వారు ఇచ్చిన చిట్కాలను పాటించి విద్యుత్తును ఆదా చేయడంతో పాటు విద్యుత్ బిల్లులను తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

'వైద్యులు సేవాగుణం కలిగి ఉండాలి'

ప్రజాశక్తి-మదనపల్లి

వైద్యులు ప్రజలకు సేవా గుణంతో వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, ద్వారకనాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పేర్కొన్నారు. అన్న మయ్య జిల్లా మదనపల్లి పట్టణంలోని సొసైటీ కాలనీలో నూతనంగా ప్రారంభోత్సవం చేసిన డాక్టర్ శివారెడ్డి హార్ట్ కేర్ (నిమ్స్) ఆసుపత్రిని గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా హాజరైన వక్తలు మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, మదనపల్లి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ మనూజ కిరణ్‌రెడ్డి, పాల్గొని వారు మాట్లాడారు. నేటి సమాజంలో వైద్యులకు ఎంతో గుర్తింపు గౌరవం ఉందని పేర్కొన్నారు. ఇది గుర్తించి వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. పేదలకు వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కూడా ఎంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ శివారెడ్డి మాట్లాడుతూ అత్యంత ఆధునిక సదుపాయాలతో గుండె సంబంధిత వ్యాధుల కోసం ఏర్పాటు చేసిన తమ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య చికిత్సలు అందిస్తానని పేర్కొన్నారు. మానవతా దృక్పదంతో వైద్య సేవలు అందించేందుకు తాము ఎప్పుడూ మందువరుసలో ఉంటామని పేర్కొన్నారు. తమ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ప్రముఖ డాక్టర్లు పవన్ కుమార్‌రెడ్డి, సిద్ధారెడ్డి, ద్వారకనాథరెడ్డి, చంద్రమోహన్ పుర ప్రముఖులు, ఎపిఎండిసి డైరెక్టర్ రవిచంద్రారెడ్డి, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఎంపిపి శ్రీదేవిరవికుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గరడప్ప గారిపల్లెలో బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయురాలు విద్యార్థుల పట్ల అవగాహన కలిగి వారికి విద్యతో పాటు వివిధ రకాల నైపుణ్యాలను నేర్పించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు వస్తాయని సూచించారు. పాఠశాలలోని వెనుకబడిన విద్యార్థుల పట్ల అవగాహన కలిగి ఉండి విద్యలు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద ఫలితాలు సాధించాలని సూచించినట్లు తెలిపారు. విద్యార్థులకు చిన్న వయసులో వివాహాలు జరిపించడం నేరమని దీనికి ప్రతి ఒక్కరూ బాధ్యులవుతారని ఎంఇఒ మునీంద్ర నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒలు మునీంద్రనాయక్ రామచంద్రారెడ్డి, ఎపిఎం రమేష్, ప్రిన్సిపల్ సుమిత్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

17న ఎస్‌టియు సమావేశం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని పుత్తనవారిపల్లి కెవిఆర్ గార్డెన్స్‌లో ఈనెల 17న ఆదివారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పుల్లంపేటశాఖ ఆధ్వర్యంలోఎస్‌టియు రీజినల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్‌టియునాయకులు బుదారపు నరేంద్రనాథ్, సయ్యద్ సర్తాజ్‌హుస్సేన్, శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పుల్లంపేటశాఖ పరిదిలోని పుల్లంపేట, రాజంపేట, నందలూరు, పెనగలూరు నాలుగు మండలాల రీజినల్ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల గురించి, భవిష్యత్తు ప్రణాళికలు గురించి ప్రథమంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి నాలుగు మండలాల నాయకులు, సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రాజ్యాధికారం కోసం కృషి చేద్దాం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కాపు సంక్షేమ సేన అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుడ్డా శరత్ ఆధ్వర్యంలో గురువారం యల్లటూరు భవన్‌లో నిర్వహించిన కాపు సంక్షేమసేన సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమాట్లాడుతూ అధ్యక్షులు హరి రామ జోగయ్య ఆదేశాలతో ఉమ్మడి కడప జిల్లా కో-ఆర్డినేటర్‌గా ఎర్రంశెట్టి మస్తాన్ రాయల్‌ను, రెడ్డిరాణి సూచనల మేరకు రాజంపేట నియోజకవర్గం కాపు సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుల చలపతిని నియమించినట్లు తెలిపారు. కాపులంతా ఐకమత్యంగా ఉండి రాజ్యాధికారం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాపు సంక్షేమసేన రాజంపేట ప్రధాన కార్యదర్శి కరణం శ్రీధర్, భీమినేని రమేష్, పివిఆర్‌కుమార్, శ్రీనివాసులు, చిట్టే భాస్కర్, షెట్టం రవి పాల్గొన్నారు.

మల్లయ్య కొండకు రూ.6.66 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున ఆలయంలో భక్తులు ఉండి ద్వారా ఇచ్చిన కానుకలను గురువారం లెక్కించారు. ఆలయ కమిటీ చైర్మన్ మ(ల)రెడ్డి, ఇన్స్పెక్టర్ కిరణ్, ఇఒ రమణల సమక్షంలో టిడిపి పరకామణి మహిళా సేవకులు కానుకలను లెక్కించారు. మూడు నెలల కాలంలో భక్తులు సమర్పించిన కానుకలు రూ.6,66 లక్షలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్త ప్రభాకర్‌రెడ్డి, పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా కరువు బృందం పరిశీలన


మాట్లాడుతున్న రంగారెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

కరువు ప్రాంతాల పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం తూతూ మంత్రంగా పరిశీలించి వెళ్లారని రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి పేర్కొన్నారు. గురు వారం లక్కిరెడ్డి పల్లిలో విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర కరువు బృందం కరువుపరిస్థితులను పరిశీలనకు వచ్చి నష్టపోయిన రైతులతో మాట్లాడకుండా అధికారులు చెప్పేటివిని వెళ్లిపోయారని అన్నారు. జిల్లాలో ఏఏ మండలాలలో ఎన్ని హెక్టారలలో పంటనష్టం వాటిల్లిందో, కరువు పరిస్థితులను అంచనా వేయకుండా పరిశీలన చేయకుండా చేతులు దులుపుకొని వెళ్లిపోయారని విమర్శించారు. జిల్లాలో ఆరు నియోజకవర్గాలకు కాను 30 మండలాలలో నష్టపోయిన రైతులను గురించి వినతి పత్రం సమర్పిస్తామనుకుంటే లక్కిరెడ్డిపల్లి, గాలివీడు మండలాలకు రాకుండా చిన్నమండెం రామాపురం మండలాలలో మాత్రమేపరిశీలించి వెళ్లారని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి సహాయం కింద ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శ్రీకృష్ణదేవరాయ పాల్గొన్నారు.


పండ్ల వ్యాపారస్తులతో జగన్మోహన్‌రాజు

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

చిరు వ్యాపారులకు అండగా ఉంటామని రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమ్మర్తి జగన్మోహన్‌రాజు అన్నారు. గురువారం తన క్యాంప్ కార్యాలయంలో రాజంపేట ఫ్రూట్స్ మర్చంట్ వ్యాపారస్తులు వారి అసోసియేషన్ తరపున మర్యాదపూర్వకంగా ఆయనను మర్యాద పూర్యకంగా కలిసి పండ్ల వ్యాపారస్తుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా జగన్ మోహన్‌రాజు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీల్లో గేట్ టాక్స్ ఇరవై వసూలు చేస్తే ప్రస్తుతం వైసిపి ప్రభుత్వ హయాంలో అదనంగా నలభై రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. పండ్ల వ్యాపారస్తులకు షెల్టర్, కార్మికులకు ఇళ్లస్థలాలు, వ్యాపారస్తులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులను మంజూరు చేయాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చిరు వ్యాపా రులు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

పేరు మార్చబడినది

అన్నమయ్య జిల్లా కిచ్చిమాంబపురం మజరా, మందరం గొల్లపల్లి గ్రామం డోర్ నెంబర్ 14/145 కాపురస్తులైన సంపతి రామయ్య గారి కుమారుడనైన **సంపతి భాను** అను నేను ఈ దినం నుండి **సంపతి భాను ప్రసాద్** గా పేరు మార్చుకున్నాను

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి


అరటి పంటను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మిచౌంగ్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేలు చెల్లించి వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్.తులసి రెడ్డిపేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీలో మిచౌంగ్ తుపాన ప్రభావంతో దెబ్బతిన్న పంటలను నియోజకవర్గ ఇన్‌చార్జి గోసాల దేవితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి తుపాను కారణంగా పంటలన్నీ తుడిచిపెట్టుకుపోవడంతో అన్నదాత కుదేలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కంటితుడుపు చర్యలు కాకుండా ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సిసెల్ కన్వీనర్ శాంతయ్య, జిల్లా నాయకులు ప్రతాప్‌రెడ్డి, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, ఉపాధ్యక్షుడు గద్య సుధాకర్, ఓబులవారిపల్లి మండల అధ్యక్షుడు హరికృష్ణ రెడ్డి, చిట్వేలి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మండల నాయకులు ఉప్పటూరి బ్రహ్మయ్య, మహిళా నాయకురాలు ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కుల, మత, రాజకీయ బేధాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సిఎం జగన్ లక్ష్యమని వైసిపి మండల కన్వీనర్ శెట్టిపల్లి రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఐదవ సచివాలయంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు సిఆర్.చిన్నికృష్ణ ఆధ్వర్యంలో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్లు రమేష్‌రెడ్డి, శ్రీనివాసులు నగర పంచాయతీ అధికారులు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు కన్వీనర్ మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రజలు నినదిస్తున్నారని చెప్పారు. మాటమీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికే జగనన్న మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలల్లో ఇప్పటికే 98 శాతం నెరవేర్చారని చెప్పారు.కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడమని ప్రతి ఒక్కరికీ లబ్ధి పొందే విధంగా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని, నియోజకవర్గ ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గెలిపించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి,వెల్ఫేర్ ఖలీల్, విఆర్ఒ అశోక్‌నాయక్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్‌బాషా, ఎంఎల్ఒ ఇంతియాజ్, కన్వీనర్లు పాల్గొన్నారు.

సురక్ష బీమా యోజన పేదలకు వరం

ప్రజాశక్తి-రామాపురం


మృతుడి భార్యకు బీమా చెక్కును అందిస్తున్న బ్యాంక్ మేనేజర్ మంజుల

సురక్ష బీమా యోజన పథకం ఖాతా దారులకు ఒక వరం లాంటిదని రామాపురం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కడియాల మంజుల అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన గంప శ్రీనివాసులు భార్య రెడ్డెమ్మకు రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా చెక్కును అందించారు. నల్లగుట్టపల్లి గ్రామం బిసి కాలనీకి చెందిన గంప శ్రీనివాసులు మరణించడంతో అతను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో అకౌంట్ కలిగి సురక్ష బీమా యోజన కలిగి ఉన్నాడని చెప్పారు. బీమాతో అతని కుటుంబానికి నాలుగు లక్షల రూపాయల ప్రమాద బీమా మంజూరు అయిందని అందులో రెండు లక్షల రూపాయలు మొదటి విడతగా అందించామన్నారు. మృతుడు బ్యాంకులో చెల్లించిన 20 రూపాయల నగదుతోనే తన కుటుంబం కొంతవరకు నాలుగు లక్షల బీమా లభించిందని అన్నారు. బ్యాంక్‌లో ఖాతా కలిగిన ప్రతి వ్యక్తి తమ స్తోమతను బట్టి ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా సంవత్సరానికి రూ.436 లు జమ చేసి సాధారణ, ప్రమాద బీమాలను పొందవచ్చని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి



కోర్టు మెయిన్ గేటు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రజల ఆస్తులకు భద్రత లేని నూతన భూహక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లక్కి రెడ్డిపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎల్.రామచంద్రారెడ్డి, కార్యదర్శి చెన్నకృష్ణయ్య అన్నారు. భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడప, అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు టి.ఈశ్వర్ నేతృత్వంలో గురువారం లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెయిన్ గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 512 రద్దు చేయాలన్నారు. కోర్టులను అవమానించే ఆక్ట్ 27/ 23ను అమలు చేయడం ఆపాలని న్యాయవ్యవస్థను అదుపు ఆజ్ఞల్లో పెట్టుకునే విధంగా తయారుచేసిన ఈ భూహక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఎల్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆస్తుల వివాదాలపై హక్కును నిర్ణయించే అధికారం రెవెన్యూ అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని అన్నారు. రెవెన్యూ అధికారులకు ఆస్తులు, వివాదాల హక్కును నిర్ణయించే అధికారం లేదని గతంలో అనేక రకాలుగా సుప్రీంకోర్టు చెప్పిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చట్టాన్ని తీసుకురావడం ప్రతి ఒక్కరూ వ్యతిరే కించాలని అన్నారు. సీనియర్ న్యాయవాది చెన్నకృష్ణయ్య మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి కూడా రెవెన్యూ కోర్టులు ఇచ్చే తీర్పులను న్యాయవ్యవస్థ గౌరవిస్తూనే ఉందని తెలిపారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం న్యాయవాది రవిశంకర్, టివి.రమణ, వి.రాజ్ కుమార్, సుబ్బరాయుడు, శివశంకర్ వెంకట స్వామి పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి-పుల్లంపేట


పాఠశాల ఆవరణంలో పనులను పర్యవేక్షిస్తున్న ఎంపిపి, తహశీల్దార్

మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాల ఆవరణంలో ప్రమాదకరంగా ఉన్న పెద్ద పెద్దలను పూడ్చి వేయించినట్లు ఎంపి ముద్దాబాబుల్‌రెడ్డి పేర్కొన్నారు. వర్షం వస్తే ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ మెట్ట ఉన్నదో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, కలెక్టర్ సహకారంతో పాఠశాల ఆవరణలో గుంతలను పూడ్చివేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వా పాఠశాల రూపురేఖలే మారిపోయాయని ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని అన్నారు. విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలోతాసిల్దార్ నరసింహకుమార్, ప్రిన్సిపల్ రూత్‌మేరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం : టిడిపి


ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు భానుగోపాల్‌రాజు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని తాటిగుంటపల్లి గ్రామపంచాయతీ శికారు పాలెంలో గురువారం మండల టిడిపి అధ్యక్షులు బానుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ పలు ఇళ్లవద్దకు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి రాబోవు టిడిపి ప్రభుత్వంలో అందించబోయే సంక్షేమ పథకాల గురించి వివరించడంతోపాటు, గ్యారెంటీ పత్రాలను అందించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్ర బాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి కుటుం బం ఆర్థికంగా ఎదిగేందుకు టిడిపి, జనసేన పార్టీలు సంయుక్తంగా తీసు కున్న నిర్ణయం మేరకు అమలుపరచబోయే సంక్షేమ పథకాలు ఎంతో దోహ దపడతాయని చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విపరీతంగా ధరలు పెంచడంతోపాటు, విచ్చ లవిడిగా అప్పుల చేసి భారంమోపి భవిష్యత్తు అంధకారంగా మార్చారన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కరాజు, మండల ఉపాధ్యక్షులు, ఆంజ నేయులు, బూత్ కన్వీనర్ వీరబల్లిమహేష్, రామకృష్ణంరాజు, గిరిజన నాయకులు బాయప్ప, రాచకొండ, విజయ్‌కుమార్, రమేష్ కుమార్, కొండ, మణి, ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

వైసిపి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-పీలేరు

వైసిపి అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని వైసిపి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన తప్పెట సాహిత్‌రెడ్డి తెలిపారు. కెవిపల్లి మండలం, నూతనకాలువలో ఆయన మాట్లాడుతూ వైసిపి కేంద్ర కార్యాలయం రెండు రోజుల క్రితం తనను పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ఇది వరకు కూడా తాను పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశానన్నారు. పార్టీ కోసం తాను చేసిన సేవలను గుర్తించి అధిష్టానం ప్రస్తుతం ఉపాధ్యక్ష పదవి కల్పించిందని చెప్పారు. తనపై నమ్మకంతో ఉపాధ్యక్ష పదవి ఇవ్వడానికి సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.


ఎంపీ మిథున్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సాహిత్‌రెడ్డి


బస్టాండ్‌లో పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలు

పార్కింగ్ స్టాండ్‌ను తలపిస్తున్న ఆర్‌టిసి బస్టాండ్

ప్రజాశక్తి-గాలివీడు

గాలివీడు ఆర్‌టిసి బస్టాండు పార్కింగ్ స్టాండ్‌ను తలపిస్తోంది. బస్సులు బస్టాండ్‌లోకి రావాలంటే ద్విచక్ర వాహనాలు అడ్డుగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ అన్నింటికి మధ్యలో ఉండడంతో సంతకు వెళ్లేవారు, చికెన్, మటన్, చేపలు కావలసినవారు వాహనాలను బస్టాండ్‌లోనే పార్కింగ్ చేసి వెళుతుండటంతో బస్సులు నిలిపేందుకు అవకాశం లేకుండా పోతోంది. ఇక్కడ ఆర్‌టిసి కంట్రోలర్, సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో వాహనదారులు తమ ఇష్టానుసారంగా వ్యవహకరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కదిరి నుంచి రాయచోటికి వెళ్లే బస్సు బస్టాండ్‌లో ఐదు నిమి షాలు ఆగుతుంది. మదనపల్లి డిపో బస్సు సర్వీసులు మాత్రమే బస్టాండ్‌లో ఆగుతాయని, బస్టాండ్‌లో ఆర్‌టిసి అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ప్రయాణీకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్‌టిసి బస్టాండ్‌లో నోపార్కింగ్ బోర్డు ఏర్పాటు చేసి వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


తాగునీటి బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ నాగార్జునచారి

తాగునీటి బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి-వీరబల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని మట్లి సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి అన్నారు. మట్లి గ్రామ పంచాయతీ లోని తోగటపల్లిలో ఇటివలే ప్రజా స్కీం బోరు దెబ్బతినడంతో అక్కడి ప్రజలు నిటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అక్కడి ప్రజలు తన దృష్టికి తీసుకవచ్చారని అన్నారు.తక్షణమే స్పందించి తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించి ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్య పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సమస్య తెలిసిన వెంటనే ఎలాంటి నిర్లక్ష్య దోరిణికి తావులేకుండా వెనువెంటనే ప్రజా సమస్యలు పరిస్కరిస్తున్న సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముద్దుశెట్టి జనార్ధన, బుజ్జిగాళ్ల మల్లికార్జున, ఉప్పు సుబ్బరామయ్య, కనితి వెంకటరమణ, ఎస్.పిచ్చయ్య చారి, సిబ్యాల కృష్ణయ్య ఉన్నారు


విభిన్న ప్రతిభావంతులకు టివిని అందిస్తున్న సూర్యుడునాయక్

విభిన్న ప్రతిభావంతులకు టివి వితరణ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలోని భవిత కార్యాలయంలో చదువుతున్న విభిన్నప్రతిభావంతులకు ఉపాధ్యాయులు మూడే సూర్యుడునాయక్, బుక్కే కృష్ణవేణి దంపతులు గురువారం దివ్యాంగులకు స్మార్ట్ టివిని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు చేయూతనివ్వడం, వారికి తోడ్పాటుకు దోహదపడడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రెడ్డన్న, సుజాత , సుబ్బలక్ష్మమ్మ, ఐఇడి ఉపాధ్యాయులు రామ్మోహన్, మనోహర్, ఉపాధ్యాయులు జయంతి వరలక్ష్మి, మహాలక్ష్మి, నారాయణనాయక్, ఉమాబాయి, ఓబయ్య పాల్గొన్నారు.

17న జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

ప్రొద్దుటూరు : బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న ఆదివారం స్థానిక టివిఆర్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తామని ఫౌండేషన్ కార్యదర్శి అమ్మర్‌బాషా అథ్లెటిక్స్ సంఘం జిల్లా అధ్యక్షులు బసిరెడ్డి వీరకళ్యాణ్‌రెడ్డి గురువారం తెలిపారు. పురుషులకు 10కి.మీ.లు, మహిళలకు 10కి.మీ., 20ఏళ్లలోపు బాలురకు 8, బాలికలకు 6 కి.మీలు., 18ఏళ్లలోపు లోపు బాలురకు6కి.మీ.లు, బాలికలకు 4కి.మీ.లు, 16ఏళ్లలోపు బాలురకు 2కి.మీ.లు, బాలికలకు 2కి.మీ.లు పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 80198 80995ను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు శుభ్రతను పాటించాలి

- డైరెక్టర్ కుమార స్వామిగుప్తా

వేంపల్లె : ట్రిపుల్‌ఐటిలో విద్యార్థులు శుభ్రతను పాటించాలని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా సూచించారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో గురువారం పరిశుభ్రత-పచ్చతోరణం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను ఇంజనీరింగ్ విద్యార్థులు తొలగించారు. డిపార్ట్‌మెంట్ల వారీగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే జబ్బులు రావని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జాతీయ సేవా సమితి విభాగం ప్రోగ్రాం అధికారులు కోటేశ్వరి, డాక్టర్ కొండారెడ్డి, ప్రొఫెసర్ అమరేంద్ర సండ్రా, డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

అక్రమ మద్యం కేసులో ఇద్దరికి జైలు శిక్ష

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

కర్ణాటక మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరూ నిందితులకు ఆరు నెలల జైలు, రూ.2 లక్షల జరిమానా విధిస్తూ రాయచోటి అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయ మూర్తి డాక్టర్ ఎస్ఎంటి కె.శారద గురువారం తీర్పునిచ్చారు. వివరలోకి వెళ్ళితే రాయచోటి ఎస్ఇబి సిఐ ధీరజ్ రెడ్డి, ఎస్ఐ థామస్ విసెంట్స్‌లు రాయచోటిలోని చిత్తూర్ రింగ్ రోడ్డులో జరిపిన తనిఖీలలో కర్ణాటక రాష్ట్రం కోలార్‌జిల్లా బంగారుపేటకు చెందిన బత్తల శశిధర్, చిన్నమండెం మండలం తురుపల్లి వండాడి గ్రామానికి చెందిన ఎండపల్లి సాయి ప్రతాప్‌రెడ్డిలు 2021 సంవత్సరంలో ఆటోలో 336 కర్ణాటక మద్యం బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తుండగా వారిని అదుపులో తీసుకుని కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయస్థానం వారికి ఆరు నెలల జైలు శిక్ష, రెండు లక్షల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. అక్రమంగా ఎవరైనా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌పి బి.కృష్ణా రావు అన్నారు. అక్రమరవాణా మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కుని నిందితులను సాక్షాధారాలతో కోర్టులో ప్రవేశపెట్టిన సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని అభినందించారు.